GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం - నవంబర్ 12-2023 పేజీలు : 2



## హర్యానాలో కల్తీ మద్యంతో 19 మంది మృతి

- ఏడుగురు అరెస్ట్

**టీ మీడియా, నవంబర్ 11, చండీఘర్ :**
కల్తీ మద్యం తాగి 19 మంది మరణించిన ఘటన హర్యాలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఏడుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు శనివారం తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో కాంగ్రెస్ నేత, జననాయక్ జనతా పార్టీ (జెజెపి) నేత కుమారులు కూడా ఉన్నట్లు వెల్లడించారు. యమునానగర్, అంబాలాలోని పలు గ్రామాల్లో ఈ మరణాలు సంభవించాయి. దీంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మద్యం డీలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పోలీసులు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే లిక్కర్ డీలర్స్ గురించి సమాచారం అందించేందుకు గ్రామస్తులు భయపడుతున్నారని అన్నారు. అంబాలా జిల్లాలో ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఇద్దరు కార్మికులు కల్తీ మద్యంతో గురువారం మరణించినట్లు పోలీసులు తెలిపారు.





## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి

- శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

**టీ మీడియా, నవంబర్ 11,హైదరాబాద్:**
దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు చెప్పారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగన్న ఆయన.. దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని తెలిపారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితంపై స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృతమవుతుందన్నారు. మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగనా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకలశుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని సీఎం ఆకాంక్షించారు.

# తెలంగాణలో కర్నాటక పవర్ పాలిటిక్స్..

## బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రంగా మారిన పవర్ ఇష్యూ



**టీ మీడియా, నవంబర్ 11,హైదరాబాద్:**
నామినేషన్ల పర్వం ముగియంతో తెలంగాణలో ఎన్నికల ప్రచారం పీక్స్‌కి చేరింది. అధికార, విపక్షాల మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. పవర్ పాలిటిక్స్‌తో మరింత హీటెక్కింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కరెంట్ వార్ కాకరేపుతోంది. రెండు పార్టీల మధ్య రైతులకు ఉచిత కరెంట్ ప్రధానాంశంగా మారింది. కర్నాటకలో కాంగ్రెస్ 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 5 గంటల కరెంట్ మాత్రమే ఇస్తుందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కర్నాటక కాంగ్రెస్ నేత, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా 24 గంటల ఉచిత కరెంట్ ను ఇవ్వడం లేదని చెప్పకనే చెప్పారు.తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య ఉచిత కరెంట్, గ్యారంటీలు, డిక్లరేషన్ పైనే ప్రచారం జోరుగా నడుస్తుంది. కర్నాటకలో అధికారంలోకి వస్తే రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్ ఇవ్వడం లేదని బీఆర్ ఎస్ విమర్శిస్తోంది. సీఎం కేసీఆర్ ప్రతి సభలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. తమకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వనందుకు నిరసనగా కర్నాటకకు చెందిన కొందరు రైతులు ఇటీవల తాండూరులో నిరసన కూడా తెలిపారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దని సీఎం కోరుతున్నారు. అవి ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయడం లేదన్నారు. కర్ణాటకలో కరెంట్ తీగలు పట్టుకొని 19 గంటలు నిలబడడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు మంత్రి జగదీశ్వర్ రెడ్డి.బీఆర్ఎస్ నేతలు చెబుతున్నట్టుగానే కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల తాండూరు సభలో తమ రాష్ట్రంలో రైతులకు ఐదు గంటల కరెంట్ ఇస్తున్నట్టు చెప్పారు. తాము హామీ ఇచ్చినట్టు గా 24 గంటల ఉచిత కరెంట్ ను ఇవ్వడం లేదని అంగీకరించారు. ఇప్పుడు సూర్యాపేట, కోదాడ సభల్లో కూడా 5 గంటల విషయాన్నే చెప్పారు. కర్నాటకలో తామేం చేస్తున్నామో చూపిస్తాం రండి అంటూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు సవాల్ విసిరారు శివకుమార్. అయితే కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ 5 గంటలు కరెంట్ ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు సీఎం కేసీఆర్.ఈ క్రమంలోనే ఇటీవల వరుసగా కర్నాటక రైతులు తెలంగాణ సరిహద్దుజిల్లాలో ఆందోళనకు దిగారు. గద్వాల, కొడంగల్, పరిగి, నారాయణఖేడ్‌లో కర్నాటక రైతులు పెద్దయెత్తున తరలివచ్చి కాంగ్రెస్ ఇస్తున్న హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలను కలిసి విన్నవిస్తున్నారు. కొన్నిచోట్ల ఏకంగా కర్నాటక రైతులు ఆందోళనకు దిగారు. తమ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. కేవలం 3 నుంచి 4 గంటలు మాత్రమే కరెంటు ఇస్తోందని..దాంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యారంటీలతో తెలంగాణ ప్రజలు మోసపోవద్దని నినాదాలు చేశారు.మరో వైపు కాంగ్రెస్ విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ పై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముస్లింలు, బీసీల మధ్య చిచ్చు పెట్టే ఆ డిక్లరేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది. మొత్తంగా.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ.. పవర్ ఫుల్ యుద్ధానికి తెరలేచింది. ఇప్పుడే ఇలా ఉంటే.. రాబోయే రోజుల్లో రెండు రాష్ట్రాల మధ్య పంచాయితీ ఇంకే లెవల్‌కు చేరుకుంటుందో చూడాలి..!

# చంద్రమోహన్ మరణం

- సినీ ప్రముఖుల నివాళి



**టీ మీడియా, నవంబర్ 11హైదరాబాద్ :**
సీనియర్ నటుడు చంద్రమోహన్ మరణంతో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నారు.ప్రముఖ తెలుగు సినీనటుడు చంద్రమోహన్ పరమపదించారని తెలిసి ఎంతో విచారించా. నాటి చిత్రాలు మొదలుకొని నిన్న మొన్నటి చిత్రాల వరకూ నటుడిగా వారి ప్రాధాన్యత ఎనలేనిది.

**ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా" - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**


"ప్రముఖ నటుడు చంద్రమోహన్ గారు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూయడం బాధాకరం. తొలి సినిమాకే నంది అవార్డును గెలుచుకున్న ఆయన తెలుగు, తమిళ భాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" – ఏపీ ముఖ్యమంత్రి జగన్ఎన్నో దశాబ్దాలుగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించి, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న చంద్రమోహన్ గారి అకాల మరణం బాధాకరం.

**వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" - ఎన్టీఆర్**

"సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి బాధాకరం. హీరో, కమెడియన్, సహాయ నటుడిగా విభిన్న పాత్రలు అలవోకగా పోషించిన ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకి తీరని లోటు.

**ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను." - నారా లోకేశ్**

ఆయన మోము మనకు అద్భుతమైన జ్ఞాపకాలు గుర్తుచేస్తుంది. ఆయన చిరస్మరణీయమైన నటన, అద్భుతమైన పాత్రలతో ప్రతిసారీ మన పెదవులపై చిరునవ్వు విరుస్తుంది" – సాయి ధరమ్ తేజ్విలక్షణ నటుడు చంద్రమోహన్ అకాల మరణం సినిమా జగత్తుకు తీరని లోటు. ఆయనతో పలు సినిమాల్లో కలిసి నటించి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి" – కల్యాణ్ రామ్



## అణగారిన వర్గాలకు అండగా నిలిచింది బీజేపీ

- విశ్వరూప సభలో మోదీ..

**టీ మీడియా, నవంబర్ 11,సికింద్రాబాద్ :**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్ఆర్‌పీఎస్ నిర్వహించిన మాదిగ విశ్వరూప మహా సభలో పాల్గొన్న ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మోదీ.. సభకు హాజరైన వారందరినీ కలవడం సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్ద సభను ఏర్పాటు చేసిందుకు, సభకు తనను ఆహ్వానించినందుకు మంద కృష్ణ మాదిగకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మోదీ తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చాక అనేక పార్టీలు అధికారంలోకి వచ్చాయని కేవలం తమ ప్రభుత్వం మాత్రమే అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని మోదీ చెప్పుకొచ్చారు. 30 ఏళ్ల మాదిగల పోరాటానికి తన సంపూర్ణ మద్ధతు ఉంటుందని తెలిపిన మోదీ.. ఇకపై మీరు ఏది అడగాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. మోదీ ఇంకా మాట్లాడుతూ.. 'పార్టీలు చేసిన పాపాలకు ప్రాయశ్చితం చేసేందుకు నేను వచ్చాను. పార్టీలు చేసిన తప్పులకు నేను క్షమాపణ చెబుతున్నాను. పేదరిక నిర్మూలన మా తొలి ప్రాధాన్యత. సామాజిక న్యాయం దిశగా మేము అడుగులు వేస్తున్నాము. అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం మోసం చేసింది. తెలంగాణ పోరాటంలో అన్ని వర్గాలు పోరాటం చేశాయి. దళితుడిని మొదటి ముఖ్యమంత్రి చేస్తాన్న కేసీఆర్, ప్రభుత్వం ఏర్పడగానే తానే ముఖ్యమంత్రి అయ్యి దళితుల ఆశాలపై నీళ్లు జల్లాడు. మూడు ఎకరాల భూమి ఇవ్వలేదు, దళిత బంధుతో కూడా లాభం జరగలేదు' అని చెప్పుకొచ్చారు.ప్రధాని ఇంకా మాట్లాడుతూ.. 'తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయింది. కొత్త రాజ్యాంగం పేరుతో కేసీఆర్ అంబేద్కర్‌ని అవమానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు, ఆ రెండు పార్టీలతో జాగ్రత్తగా ఉండాలి. తెలంగాణలో ఇరిగేషన్ స్కీమ్‌లు, ఇరిగేషన్ స్కామ్‌ల మారాయి. ఆదివాసీ మహిళను మేం రాష్ట్రపతిగా ప్రాతిపాదించాం, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమెను అవమానించింది. బీఆర్ఎస్ రైతు రుణమాఫీ చేస్తామంది, ఎంత మాఫీ చేశారో చెప్పగలరా.?'అని మోదీ ప్రశ్నించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతికి ఆనవాళ్లు. బీఆర్ఎస్, ఆమ్‌ఆద్మీ పార్టీతో కలిసి వేల కోట్ల మద్యం అవినీతికి తెర తీశాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయి. కానీ ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తున్నాయి. ఇలాంటి అవకాశవాద రాజకీయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి' అని మోదీ పిలుపునిచ్చారు.

## అస్సాంలో కాంగ్రెస్‌కి ఇద్దరు నేతల రాజీనామా



**టీ మీడియా, నవంబర్ 11,గువహటి :**
అస్సాంలో ఇద్దరు కాంగ్రెస్ నేతలు తమ పదవులకు శనివారం రాజీనామా చేశారు. అస్సాం ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొరితుష్ రాయ్, నాగోన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు సురేష్ బోరాలు తమ పదవులకు రాజీనామా చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నాగోన్ జిల్లా అధ్యక్షునిగా పనిచేయడం గౌరవంగా ఉందని సురేష్ బోరా రాజీనామా లేఖలో పేర్కొన్నారు. తనకు అవకాశాలు, మద్దతు అందించిన పార్టీ సభ్యులకు కృతజ్ఞతలని అన్నారు. అయితే మారుతున్న పరిస్థితుల రిత్యా పదవి నుండి వైదొలగడం తనకు మరియు పార్టీకి రెండింటికి మేలు చేస్తుందని తాను విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. 2021లో అసెంబ్లీ ఎన్నికల్లో బర్హంపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన సురేష్ బోరా బిజెపి అభ్యర్థి జితు గోస్వామి చేతిలో 751 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పార్టీలో తాను కొనసాగలేనని పొరితుష్ రాయ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. వీరిద్దరూ బిజెపి గూటికి చేరనున్నట్లు సమాచారం.

## చంద్రమోహన్ మృతికి ప్రధాని మోదీ సంతాపం



**టీ మీడియా, నవంబర్ 11, న్యూఢిల్లీ:**
తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతికి ప్రధాని నరేంద్రమోదీ సంతాపం తెలియజేశారు. సినీ ప్రపంచానికి అతను ఒక తేజస్సు అని కొనియాడారు. ఈ మేరకు ప్రధాని సోషల్ మీడియాలో ఒక ప్రకటన చేశారు. చంద్రమోహన్ మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆ ప్రకటనలో వెల్లడించారు. చంద్రమోహన్ నటనా వైభవం, అద్వితీయమైన జనాకర్షణ శక్తి కొన్ని తరాలపాటు సినీ ప్రేక్షకులను ఉల్లాసపరుస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన మరణం సినీ లోకాన్ని శూన్యంలోకి నెట్టేసిందని, చంద్రమోహన్ లేని లోటును పూడ్చటం చాలా కష్టమని రాసుకొచ్చారు. చంద్రమోహన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చివరగా 'ఓం శాంతి' అంటూ తన సందేశాన్ని ముగించారు. కాగా, గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న నటుడు చంద్రమోహన్ పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆయనను జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగానే ఉదయం తుదిశ్వాస విడిచారు. సోమవారం చంద్రమోహన్ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన మేనల్లుడు వెల్లడించారు.

## చంద్రమోహన్ స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారు

- సీఎం కేసీఆర్



**టీ మీడియా, నవంబర్ 11, హైదరాబాద్:**
ప్రముఖ నటుడు చంద్రమోహన్ మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రమోహన్ దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించారని.. ఆయన మృతి తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరనిలోటన్నారు. ఆయన స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారని చెప్పారు. తెలుగు, ఇతర భాషల్లో లక్షలాదిమంది అభిమానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు. ప్రముఖ నటులు చంద్రమోహన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ అపోలో దవాఖానలో శనివారం ఉదయం 9.45 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు సోమవారం నిర్వహించనున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి విజయశాంతి

- పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి



**టీ మీడియా, నవంబర్ 11,హైదరాబాద్:**
విజయశాంతి కాంగ్రెస్‌లో చేరతారని పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడో, రేపో ఆమె కాంగ్రెస్ గూటికి వస్తారన్నారు. ప్రస్తుతం విజయశాంతి బీజేపీలో ఉన్న విషయం తెలిసిందే. కానీ, ఎన్నికల సమయంలో కూడా ఆమె పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గనడం లేదు. దీంతో గత కొన్ని రోజులుగా విజయశాంతి పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

## దాల్ సరస్సులో అగ్నిప్రమాదం..

- కాలి బూడిదైన హౌజ్‌బోట్లు

**టీ మీడియా, నవంబర్ 11, శ్రీనగర్:**
జమ్మూకశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్‌లో ఉన్న దాల్ సరస్సులో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సరస్సులో ఉన్న హౌజ్‌బోట్లకు శనివారం ఉదయం నిప్పు అంటుకున్నది. దీంతో అక్కడ ఉన్న బోట్లు అన్నీ బూడిదయ్యాయి. భారీ స్థాయిలో మంటలు ఎగిసిపడుతున్న వీడియోలు బయటకు వచ్చాయి. దాల్ సరస్సులోని 9వ నెంబర్ ఘాట్ వద్ద ఉన్న హౌజ్‌బోట్‌లో మొదటగా అగ్నిప్రమాదం జరిగింది. ఆ తర్వాత క్షణాల్లోనే ఆ మంటలు వ్యాపించాయి. దీంతో సమీపంలో ఉన్న బోట్లన్నీ ఆ మంటల్లో కాలిపోయాయి. అయిదు హౌజ్‌బోట్లు పూర్తిగా దగ్ధం కాగా, చాలా వరకు ఇతర బోట్లకు నష్టం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయం కాలేదని అధికారులు తెలిపారు.

# బెల్లంపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 11, బెల్లంపల్లి :**
కాంగ్రెస్ పార్టీ పట్టాదారుల్లో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) కుటుంబం ఒకటని, వచ్చే ఎన్నికల్లో బెల్లంపల్లి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి గడ్డం వినోద్ వెంకటస్వామిని భారీ మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తిలక్ మైదానంలో జరిగిన విజయభేరి సభలో పాల్గొని మాట్లాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత నదిపై 38వేల 500కోట్లతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో ప్రాజెక్టును ప్రారంభిస్తే దాన్ని కాదని కేసీఆర్ తన స్వార్థంతో అంచనా వ్యయాన్ని ఒక లక్ష 50 వేల కోట్లకు పెంచి, మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించారని, అది పేక మేడలా కూలిపోయిందని ఆరోపించారు. ఎందుకు కూలిపోయిందంటే ఇసుక కదిలింది అంటున్నారన్నారు. కేసీఆర్ చేసిన పని ఏ విధంగా ఉందంటే బుద్ధిమంతులందరూ కలిసి పందిరి వేస్తే పేకా పేడ తగిలి కూలిపోయిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు అనాపైసా పనికిరాకుండా పోయాయని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఆరోపణలు గుప్పించారు. ఆయనకు ఖాళీ భూమి కనిపించినా, బాగున్న ఆడపిల్ల కనిపించినా కన్నేస్తారని, ఆయన చేష్టలు ఢిల్లీ దాకా పాకిపోయాయని, అలాంటి వ్యక్తిని జైల్లో పెట్టకుండా కేసీఆర్ సిగ్గు లేకుండా తన పక్కన పెట్టుకొని మళ్ళీ అతన్ని గెలిపించాలని ఓట్లు అడగడం ఎంతవరకు సమంజసమని, దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. చెన్నూరులోని మరొక ఎమ్మెల్యే బాల్క సుమన్ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో తనపై 100 కేసులున్నాయని, ఎదుటి వ్యక్తి గడ్డం వివేక్ కు 100 కోట్లు ఉన్నాయని పేర్కొని నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ వ్యాపారం చేసి కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. బాల్క సుమన్ సంపాదన అంతా కూడా ఇసుక మాఫియా, సింగరేణి భూముల కబ్జాలతో కోట్లు సంపాదించారని, ఇలాంటి కబ్జాకోర్ల నుండి ఈ ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజల పై ఉందన్నారు. ఈ మధ్యలో కేసీఆర్ పిచ్చి లేసినట్లు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు, కర్ఫ్యూలు ఉంటాయని ఆరోపిస్తున్నారు. రైతుల ఉచిత కరెంటుకు పెటెంట్ కాంగ్రెస్ పార్టీదేనని, 2004 సంవత్సరంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రైతులకు 9గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో పాటు ఆరోజు ఉన్న రైతు బకాయిలు రూ.1200 కోట్లు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ధరణికంటే మంచి సాధనాన్ని తీసుకువచ్చి రైతు భరోసా కింద ఎకరానికి రైతులకు, కౌలు రైతులకు 15వేల చొప్పున ఎకౌంట్లో వేస్తామని, రైతు కూలీలకు ప్రతి సంవత్సరం రూ.12వేలు, చేయూత పథకం కింద పెన్షన్ దారులకు రూ.4వేలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా 2వేల 500 రూపాయలు, పేదలకు రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ.5లక్షలు, రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, బ్యాంకు భద్రత కింద చదువుకున్న వారికి రూ.5లక్షలు అందిస్తామని

# బెల్లంపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి
**(మొదటి పేజీ తరువాయి)**

హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి చెన్నూర్, బెల్లంపల్లిలో గడ్డం వినోద్, గడ్డం వివేక్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో బహిరంగ సభకు వచ్చిన ప్రజలతో బై బై కేసీఆర్ అంటూ నినదింపజేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, బెల్లంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్, చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి గడ్డం వివేక్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ వర్ధన్ రాజు, సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రేగుంట చంద్రశేఖర్ లు మాట్లాడుతూ%%% కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మంచిర్యాల జెడ్పి చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, ఐఎన్టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గోమాస శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేవి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బుగ్గ ఆలయాన్ని దర్శించిన పాలనాధికారి దంపతులు



**టీ మీడియా, నవంబర్ 11, బెల్లంపల్లి :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బుగ్గ ఆలయాన్ని జిల్లా పాలనాధికారి బాదావత్ సంతోష దంపతులు దర్శించుకున్నారు. బుగ్గ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాములు శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయం యొక్క విశిష్టతను గురించి పాలన అధికారి పూజారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆలయాన్ని శ్రీ రాజరాజేశ్వరిగా పిలువబడుతుందని ఈ ఆలయంలోని శివుని గర్భగుడిలో నుండి వచ్చే నీటి ధార ఈనాటికి చర్చాంసనీయమని పూజారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాములు శ్రీదేవి మాట్లాడుతూ.. ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఆలయ సిబ్బంది మరియు చైర్పర్సన్ పాలనాధికారిని శాలువాతో సన్మానించారు.

# డెంగ్యూ వ్యాధితో అక్షిత మృతి
- **అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన డిప్యూటీ మేయర్**



**టీ మీడియా, నవంబర్ 11, జవహర్ నగర్ :**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని సంతోష్ నగర్ లో నివాసముండే శ్రీనివాస్ గౌడ్ కూతురు అక్షిత డెంగ్యూ వ్యాధితో గత కొన్ని రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినాదని స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు.సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు వారికి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్ అక్షిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అదానీ గురించి మాట్లాడితే అణచివేయాలని చూస్తోంది



**టీ మీడియా, నవంబర్ 11, కలకత్తా :**
అదానీ గ్రూపు కుంభకోణం గురించి ఎవరన్నా విమర్శిస్తే వెంటనే వారిని అణచివేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం భావిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా విమర్శించారు. లోక్‌సభ నుండి తనను బహిష్కరించాలని నైతిక విలువల కమిటీ చేసిన సిఫార్సు, నిరాశా నిస్పృహలతో ఆ దిశగా తీసుకున్న చర్యేనని విమర్శించారు. పిటిఐ వీడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. ప్రశ్నకు నగదు కుంభకోణంలో ఆమె పాత్రపై గత కొంతకాలంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదానీ, రూ.13వేల కోట్ల బొగ్గు కుంభకోణానికి పాల్పడ్డారు. మరే ఇతర దేశంలోనైనా అయితే, ఈ కుంభకోణంతో ప్రభుత్వం కూలిపోయేది. మోడీకి కూడా ఈ విషయం తెలుసు, అందువల్లే వారు సాధ్యమైనంత కాలమూ దీన్ని దాచిపెట్టేందుకే చూస్తున్నారని మొయిత్రా విమర్శించారు. మోడీ,అదానీ ఇద్దరూ కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఎవరైనా వారిని ప్రశ్నించాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. అలా ప్రశ్నించేవారిని నోరుమూయించి, జైల్లో కూర్చోబెట్టాలన్నది వారి ఆలోచన అని మొయిత్రా తీవ్రంగా విమర్శించారు. అబద్ధాల ఫ్యాక్టరీగా కాషాయ పార్టీ మారిందని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్‌కి పాల్వాయి స్రవంతి రాజీనామా



**టీ మీడియా, నవంబర్ 11, మునుగోడు :**
పాల్వాయి స్రవంతి కాంగ్రెస్ పార్టీకి శనివారం రాజీనామా చేశారు. త్వరలో బిఆర్ఎస్ లో చేరనున్నట్లు ఆమె ప్రకటించారు. ఇటీవల మునుగోడు నియోజకవర్గ కార్యకర్తలతో కాంగ్రెస్ నేత, పాల్వాయి స్రవంతి హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. మునుగోడు నుంచి టికెట్ ఆశించి భంగ పడ్డ పాల్వాయి స్రవంతి.. తదుపరి కార్యాచరణపై నియోజవర్గ కాంగ్రెస్ నేతలు కైలాష్ నేత, కార్యకర్తలతో చర్చలు జరిపారు. కాంగ్రెస్ ను మోసం చేసి వెళ్లిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి టికెట్ ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి టికెట్ ఇవ్వడంపై నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పాల్వాయి స్రవంతి, కైలాష్ నేత అన్నారు. భవిష్యత్ కార్యాచరణపై త్వరలో ప్రకటన చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో శనివారం పాల్వాయి స్రవంతి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.

# పనిచేసే ప్రభుత్వాన్నే ప్రజలు ఆశీర్వదిస్తారు
- **మంత్రి కేటీఆర్**



**టీ మీడియా, నవంబర్ 11, హైదరాబాద్:**
ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్నే ఆశీర్వదిస్తారని మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో పార్ట్‌నర్స్ ఇన్ ప్రోగ్రెస్ ప్రోగ్రామ్‌లో మంత్రి పాల్గొన్నారు. జేఆర్‌సీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం గణనీయంగా అభివృద్ధి చేసిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో మంచి పురోగతి సాధించామని చెప్పారు. తాము చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తోందన్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ మహానగరానికి చారిత్రకంగా గొప్ప పేరుందని అన్నారు. పాత హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందినదని నటుడు రజినీకాంత్ పొగిడిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అభివృద్ధిలో హైదరాబాద్ న్యూయార్క్‌తో పోటీ పడుతోందని అన్నారు. గత పదేళ్లలో నగరంలో 36 ఫ్లైవోర్లు నిర్మించామని, 39 చెరువులను నవీకరించామని మంత్రి చెప్పారు. మిషన్ భగీరథ కార్యక్రమంతో హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. అదేవిధంగా దేశంలో నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్, తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని గుర్తుచేశారు.

# కేసీఆర్ సీఎంగా ఉంటేనే అణగారిన వర్గాలకు న్యాయం



**టీ మీడియా, నవంబర్ 11, హైదరాబాద్:**
కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆమె కొనియాడారు. శనివారం నిజామాబాద్‌లో జరిగిన గోసంగి కులస్థుల ఆత్మీయ సమ్మేళనంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దళితులకు ఇచ్చే అన్ని పథకాలకు గోసంగి కులస్థులకు వర్తింపజేస్తామని చెప్పారు. దళితబంధు కొందరికే ఇచ్చారనే ఆందోళన వద్దని, విడతల వారీగా అందరికీ వస్తుందని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. దేశంలోని మరే రాష్ట్రంలోనూ బీడీ కార్మికులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయడంలేదని, కేవలం తెలంగాణలో మాత్రమే బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నామని అన్నారు. మోదీ అస్తవ్యస్త పాలనా విధానాలవల్ల నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని విమర్శించారు. ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తున్న ప్రభుత్వమని కవిత చెప్పారు. గాంధీభవన్‌లో రేవంత్ అనే గాడ్సే దూరిందని, అందుకే బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆమె విమర్శించారు. రేవంత్‌రెడ్డి, ఈటల రాజేందర్ తీరు పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలనపై అక్కడి ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం అయ్యి దక్షిణ భారతదేశంలో చరిత్ర సృష్టిస్తారని చెప్పారు.

# మైనార్టీలను గుండెల్లో పెట్టుకున్న ప్రభుత్వం తమదే
- **ఏపీ సీఎం జగన్**




**టీ మీడియా, నవంబర్ 11, విజయవాడ:**
మైనార్టీలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న ప్రభుత్వం తమదేనని ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ%%% ఇది మనందరి ప్రభుత్వమని ఉద్ఘాటించారు. మైనార్టీలకు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. గతానికి, ఇప్పటికి మధ్య తేడాలు గమనించాలన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీలను టీడీపీ గాలికొదిలేసింది. డిప్యూటీ సీఎం హోదాతో మైనార్టీలను ఈ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. ముస్లింలలో పేదలందరికి వైయస్ఆర్ రిజర్వేషన్‌లు అమలు చేశారని సీఎం గుర్తు చేశారు. వైయస్ఆర్ రిజర్వేషన్‌లు అమలు చేశారని సీఎం గుర్తు చేశారు. ఆయన కుమారుడిగా నాలుగు అడుగులు ముందు వేస్తూ తమ పార్టీ నుంచి నలుగురు మైనార్టీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్నామన్నారు. మైనార్టీలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించామని సీఎం జగన్ చెప్పారు. మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేశామన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ముస్లిం మహిళకు అవకాశం కల్పించామన్నారు. సాధికారిత అనేది మాటల్లో కాదు.. చేతల్లో చూపించామన్నారు. అన్ని రంగాల్లో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మైనార్టీల అభ్యున్నతి కోసం 2019 నుంచి అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. మైనార్టీలకు మంత్రి పదవి ఇచ్చేందుకు గత సర్కారు ఏనాడు చొరవ చూపలేదన్నారు. లంచాలు, వివక్షకు తావులేకుండా పాలన కొనసాగిస్తున్నామన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనేదే మన బలమన్నారు. ప్రతి పేదవాడి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. భారతదేశ విద్యాప్రధాత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, ఎంతోమంది మహానుభావులను ఆదర్శంగా తీసుకుని కులమతవర్గాలకు అతీతంగా ప్రజారంజక పాలన అందిస్తున్న సీఎం కేబినెట్‌లో మొట్టమొదటి ముస్లిం మైనార్టీ ఉప ముఖ్యమంత్రిగా, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. 2005లో జస్టిస్ సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లింలు చాలా వెనకబడి ఉన్నారని నివేదించారు.. కానీ ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కానీ నాడు వైయస్ఆర్ ముస్లింలకు రిజర్వేషన్లు తీసుకొచ్చారు, దాంతో ఎంతోమంది అవకాశాలు పొందారన్నారు. ఆ తర్వాత ఆయన తనయుడు సీఎం జగన్ ముస్లిం మైనార్టీలకు రాజకీయ సాధికారత కల్పించారన్నారు. గతంలో చంద్రబాబు ఒక్క ముస్లిం ఎమ్మెల్యేనైనా గెలిపించుకున్నాడా, ముస్లింలపై కపట ప్రేమ చూపాడున్నారు. కానీ సీఎం జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా తన క్యాబినెట్‌లో ఐదుగురు ఉప ముఖ్యమంత్రులుగా చేశారన్నారు.

# అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల ముఠా అరెస్ట్
- **సీపీ సందీప్ సాండిల్య**



**టీ మీడియా, నవంబర్ 11,హైదరాబాద్:**
అఫ్జల్ గంజ్ పోలీసులు టీఎస్ న్యాబ్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల వ్యాపారులను అరెస్టు చేశామని హైదరాబద్ సీపీ సందీప్ సాండిల్య తెలిపారు. నిందితుల దగ్గర నుంచి 1464 నైట్రావెట్ మాత్రలు (సైకోట్రోపిక్ డ్రగ్), రెండు మొబైల్ ఫోన్‌లు సీజ్ చేశాం.. ప్రధాన నిందితుడు కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిర్జు ఉపాధ్యాయ పై బీదర్లో రౌడీ షీట్ ఉంది. కర్ణాటక ప్రాంతానికి చెందిన బిర్జు ఉపాధ్యారు తో పాటు కుటుంబం గత 14 ఏళ్లుగా హైదరాబాద్ లో ఉంటూ నైట్రావెట్ మాత్రలు విక్రయిస్తుంది.. మరో నిందితుడు కిషన్ విట్టల్ రావు కాంబ్లే బిర్జు ఉపాధ్యారు కు అసోసియేట్ గా వ్యవహరిస్తాడు అని సీపీ తెలిపారు. గుల్బర్గాకు చెందిన సుప్రీత్ నవలే అనే వ్యక్తి నుండి బిర్జు ఉపాధ్యారు మాత్రలు కొనుగోలు చేస్తాడు అని సీపీ సాండిల్య పేర్కొన్నారు. ఒక్కో నైట్రావెట్ మాత్రల బాక్స్ ను రెండు వేల రూపాయల చొప్పున కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని డ్రగ్ పెడ్లర్లకు రూ. 5,500 అక్రమంగా విక్రయించారు.. బిర్జు ఉపాధ్యారు తన భార్య కుమారుడు అత్త సహకారంతో కర్ణాటక నుండి హైదరాబాద్ కి డ్రగ్ సరఫరా చేసేవాడు అని ఆయన చెప్పుకొచ్చారు. బిర్జు తన బంధువు రాను భాయి అనే వ్యక్తికి టాబ్లెట్స్ ఇచ్చి కర్ణాటక నుండి హైదరాబాద్ పంపాడు అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సాండిల్య చెప్పారు.ఈ టాబ్లెట్స్ ను మాంగర్ బస్తీలో నివాసం ఉంటున్న రాజు, పల్లవి అనే తన బంధువులకు సరఫరా చేయాల్సి ఉంది.. ఈ క్రమంలో నిందితుడు రాను భాయి కర్ణాటక నుండి నైట్రావెట్ ట్యాబ్లెట్‌లను తీసుకుని ఎమ్‌జిబిఎస్‌లో బస్సు దిగాడు అని సందీప్ సాండిల్య తెలిపారు. నైట్రావెట్ మాత్రలను మాంగేర్ బస్తీలోని హబీబ్‌నగర్ ను తీసుకు వెళ్తూ ఉండగా టీఎస్‌న్యాబ్, అఫ్జల్‌గంజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. ఆపై మంగర్బస్తీలోని నిందితుల ఇంటిపై దాడి చేసారు.. నిందితుల నివాసంలో 11 బాక్స్‌ల నైట్రావెట్ టాబ్లెట్‌లు 22 ఎస్కుఫ్ సిరప్ లను సీజ్ చేసాం.. బంగారు బస్తీలోని బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు బీదర్ లోని బిరుసు ఫ్యామిలీ పట్టుకునేందుకు హెచ్‌న్యాకి చెందిన ఐదుగురు పోలీసు సిబ్బంది వెళ్ళారు.. నిందితులు ఇంటిపై ఈ నెల నాలుగో తేదీన తెల్లవారుజామున 1 గంటలకు రైడ్ చేశారు.. ఉమ్మడి కుటుంబం కావడంతో ఒక్కసారిగా కుటుంబం అంతా కలిసి మా పోలీసులపై దాడి చేశారు అని హైదరాబాద్ సీపీ సందీప్ సాండిల్య వెల్లడించారు.

# 22 ప్రాధాన్యతా రంగాల గుర్తింపు
- **ముఖ్యమంత్రి పినరయి విజయన్**



**టీ మీడియా, నవంబర్ 11కోచి :**
కేరళ రాష్ట్రానికి సుస్థిరమైన, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం 22 ప్రాధాన్యతా రంగాలను గుర్తించిందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ శుక్రవారం తెలిపారు. కేరళకు గల అభివృద్ధి అవకాశాలపై చర్చించేందుకు కేరళ పారిశ్రామిక సహకార సంస్థతో కలిసి ఫిక్కి ఏర్పాటు చేసిన రెండు రోజుల సమావేశం రెండవ రోజు ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రసంగించారు. పెట్టుబడులను ఆకర్షించి, ఆర్థికాభివృద్ధిని పెంపొందించేందుకు సానుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాల్సిన ప్రాముఖ్యతను గుర్తిస్తూ, అనేక చొరవలను తాము తీసుకున్నామని అవే ఈనాడు కేరళను వ్యాపారాల ఆవిష్కరణకు, అభివృద్ధికి కేంద్రంగా నిలబెట్టాయని విజయన్ చెప్పారు. 'ఇందుకు సంబంధించి మన కీలకమైన లక్ష్యాల్లో ఒకటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ కె-స్విఫ్ట్ (సింగిల్ విండో క్లియరెన్స్ మెకానిజం)ను ప్రవేశపెట్టడం. ఈ వినూత్నమైన వేదిక వివిధ విభాగాలను, సంస్థలను సమన్వయం చేసి, వివిధ ప్రక్రియలను వేగవంతం చేస్తుంది, ఇన్వెస్టర్లకు అనవసరమైన పాలనా యంత్రాంగ అడ్డంకులను తొలగిస్తుంది. ప్రస్తుతం, కేరళ రాష్ట్రం మరింత సులభంగా వ్యాపారం చేసుకోవడాన్ని పెంపొందించడం కోసం జాతీయ ఏక గవాక్ష వ్యవస్థతో కె-స్విఫ్ట్‌ను సమ్మిళితం చేసే దిశగా మేం పనిచేస్తున్నాం" అని విజయన్ పేర్కొన్నారు. సులభంగా వ్యాపారం చేసుకోవడానికి, పారదర్శకత, జవాబుదారీతనానికి హామీ కల్పించడానికి కె-స్విఫ్ట్‌కు సంబంధించి గణనీయమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. కేరళ కేంద్ర తనిఖీ వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా మాన్యువల్‌గా జరిగే వాటిని మార్చామని, దీనివల్ల జరగాల్సిన క్రమం మరింత క్రమబద్ధీకరణ అవడమే గాకుండా పారదర్శకత పెరుగుతుందని, అవినీతికి తావు లేకుండా వుంటుందని విజయన్ చెప్పారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటి కార్డుల అవగాహన కార్యక్రమం



**టీ మీడియా, నవంబర్ 11, ముత్తారం :**
పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో 6 గ్యారంటీల గురించి వివరిస్తూ ఇంటింటా తిరుగుతూ.ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ,శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రచారం చేయడం జరిగింది మాజీ జడ్పీటీసీ చొప్పరి సదనధం నాగినేని జగన్ మోహన్ రావు తుటి రజిత రఫి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల కార్డులను ప్రజలకు వివరించి పంపిణీ చేయడం జరిగినది తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ,రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పడం జరిగింది.మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు ప్రతి నెల రూపాయలు 2500, లు 500 కి గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం కింద ప్రతి రూ.15000 లు రూ 12000, లు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూపాయల 500 బోనస్.గృహ జ్యోతి పథకంలి ప్రతి ఇంటికి అవసరాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకంలి ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 5 లక్షలు అందించనున్నారు. యువ వికాస పథకంలి కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్ ఆసరా పెన్షన్ 4,000/- రూపాయలకు పెంపు కల్పించనుందని తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బేజారు.. దూసుకెళ్తున్న కాంగ్రెస్



**టీ మీడియా, నవంబర్ 11, మంథని :**
పెద్దపెల్లి జిల్లా మంథని నియోజకవర్గం వర్గం లో కాంగ్రెస్ పార్టీ జోరుగ రోజు రోజు కు పెరిగి వారు వన్ సైడ్ కన్పిస్తుంది. మంథని నియోజకవర్గం లో ఆయా మండల లు నుంచి మండలా ల నుంచి నిత్యం భారీగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి బిఆర్ఎస్ పార్టీ చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. రాష్టం లో కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం అధికారలో రావడం కాయమని సర్వేలన్ని చెప్తున్న క్రమం లో చేరికలు పర్వం జోరుగా సాగుతున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కాయం అని సర్వేలు చెప్తున్న క్రమంలో చేరికల పర్వం జోరుగా సాగుతున్నది కాంగ్రెస్ పార్టీ దుద్దిల శ్రీధర్ బాబు అభ్యర్థత్వని బాల పరుస్తూ ఆయన గెలుపే లక్ష్యంగా వందల సంఖ్యలో ఆయా పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు హస్తం లో కి చేరుతున్నారు మంథని ముత్తారం, రామగిరి, కమనుపూరు మండల ల తో పాటు తూర్పు మండల ల తో పాటు హస్తం దుసుకెళ్తుంది బి ఆర్ ఎస్ బేజారు అవుతుంది ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ లో చేరిక గుంజపడుగు ఎంపీటీసీ ఉదరి రాధ లచ్చయ్య గారు కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారిని కండువాకప్పి పార్టీ లో ఆహ్వానించరు.



# జోరందుకున్న కాంగ్రెస్
- **ప్రజల సొమ్ము దొచుకున్న మల్లారెడ్డిని సాగనంపుతాం**
- **ప్రజల చూపు... హస్తం పార్టీ వైపు**
- **కార్పొరేషన్ అధ్యక్షుడు మల్లెపూలు శ్రీకాంత్ యాదవ్**

**టీ మీడియా, నవంబర్ 11, జవహర్ నగర్ :**
పేద ప్రజల భూములు గుంజుకున్న మల్లారెడ్డిని ఇంటికే సాగనంపుతారని, జవహర్ నగర్ అంతటా కాంగ్రెస్ నినాదమే వినిపిస్తుందని, ప్రజలు బీఆర్ఎస్ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటున్నారని అన్నారు. శనివారం కార్పొరేషన్లోని 28వ డివిజన్ కు చెందిన బీఆర్ఎఎస్ బీజేపీ నాయకులు 200 మంది కాంగ్రెస్ పార్టీ చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు 300మంది కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంతాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కార్పొరేటర్ నిహారికగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ జవహర్ నగర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే కనిపిస్తుందని, మల్లారెడ్డి ఎంతసేపు కబ్జాల పైనే దృష్టంతా ఉండేదని పేదల గోస పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కార్పొరేషన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపే చూస్తున్నారని, సోనియమ్మ రాజ్యం వస్తుందని, పేదల కష్టాలు తీరుతాయని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు ఆదరిస్తున్నారని, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దయాకరాచారి, శేఖర్, భాస్కర్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే గోసపడతాం
- **మంత్రి గంగుల కమలాకర్**

**టీ మీడియా, నవంబర్ 11, కరీంనగర్ :**
తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఇచ్చే హామీలకు మోసపోతే గోసపడతామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ రూరల్ మండలంలోని చర్ల భుత్కుర్, తాహెర్ కొండాపూర్ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ కరెంట్ కోతల వల్ల నాడు రైతులు అనేక కష్టాలు పడ్డారని, వేళాపాళా లేని కరెంటుతో పాముకాట్లకు గురై వందలాది మంది రైతులు మరణించారని పేర్కొన్నారు. హైదరాబాద్ రాష్ట్రం సంపదను దోచుకునేందుకు నాటి పాలకులు ధనిక రాష్ట్రాన్ని బలవంతంగా ఆంధ్ర లో కలిపారని, సమైక్య పాలనలో మన బొగ్గును దోచుకుని, గోదావరి జలాలను తరలించుకున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు, కరెంట్ లేక అరిగోస పడ్డ రోజులు ఉండేవని గుర్తు చేశారు. స్వయం పాలనలో సమస్యలు పరిష్కరించామని, కాళేశ్వరం జలాలతో తాగు సాగు నీటిని పరిష్కరించి మండుటెండల్లో చెరువులను మత్తడి దూకిస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతో కరెంట్ కష్టాలు లేకుండా పోయాయని వివరించారు. తెలంగాణ వ్యతిరేకులైన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, షర్మిల, కేవీపీ తదితరులు బీజేపీ, కాంగ్రెస్ ముసుగులో హైదరాబాదులో అడ్డావేశారని, తెలంగాణలో చిచ్చు పెట్టమని పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు పంపించారని అన్నారు. వీరంతా కలిసి కేసీఆర్‌ను ఓడించేందుకు గుడుపుఠాని చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపీగా గెలిచిన తర్వాత బండి సంజయ్ ఎప్పుడైనా కనిపించాడా అంటూ స్థానికులను ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా లేని తెలంగాణను ఊహించుకోలేమని భయంకరంగా ఉంటుందని పేర్కొన్నారు.